## ఘనంగా దేవరింటి ఉత్సవం

లక్కిరెడ్డిపల్లి: జనవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని చాగలగుట్టపల్లి లో ఉండే దేవరింటి వంశస్థులు వాళ్ళ వంశ పారంపర్యంగా వస్తున్నా దేవరింటి ఇలవేల్పు దేవుళ్ళు వెంకటేశ్వర స్వామి, గుర్రప్ప స్వామి, యల్లమ్మ తల్లి ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజున దేవరింటి ఆలయం నుండి అదే ఊరిలో ఉన్నటువంటి పడమర నీళ్ల బావి లో జల్ది గావించి స్నాన ఘట్టాలను పురస్కరించుకుని దేవరింటి వంశస్థులు అందరూ బావి స్నానం ఆచరించి దేవ దేవతలను వంశ ఆచారాల ప్రకారం చేతులమీదుగా భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా దేవరింటి ఆలయం వరకు తీసుకెళ్తారు. ఊరేగింపుగా తీసుకెళ్తున్న తరుణం లో గ్రామం లోని భక్తులు అందరూ దేవ దేవతలకు పూజలను సమర్పించుకుంటారు. ఊరేగింపు ముగించుకున్న తరువాయి దేవరింటి ఆలయం దగ్గర దేవ దేవతలకు 116 పళ్లెం ప్రసాదములను సమర్పించి ఒక్కపొద్దులను తీర్చుకుంటారు. ఈ కార్యక్రమం లో దేవరింటి కుల ప్రముఖులు, దేవరింటి కుటుంబ సభ్యులు, చాగలగుట్టపల్లి ప్రజలు భక్తాదులు, పాల్గొన్నారు.




కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 18 జనవరి 2026






## జేసీగా పదవీ భాధ్యతలు స్వీకరించిన నిధి మీనా

కడప,జనవరి 17 ప్రభాతవార్త :



జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా శనివారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. జిల్లా సచివాలయంలోని జేసీ ఛాంబర్ నందు ముందుగా పురోహితుల ఆశీర్వచనాలు స్వీకరించిన అనంతరం నిధి మీనా జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా మాట్లాడుతూ 2019 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి అని, తన సొంత రాష్ట్రం రాజస్థాన్ అన్నారు. డిల్లీ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ (వైద్య శాస్త్రం) పూర్తి చేయడం జరిగిందన్నారు. గతంలో తెనాలి సబ్ కలెక్టర్ గా, వయోజన విద్య డైరెక్టర్ గా, ఎన్టీఆర్ జిల్లా జేసీగా విధులు నిర్వహించానన్నారు.కొంతకాలం మాతృత్వపు సెలవులో వెళ్లి తిరిగి ప్రస్తుతం జిల్లా జేసిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. శనివారం నుంచి ప్రభుత్వం తనకు అప్పజెప్పిన విధులను, బాధ్యతలను 100 పూర్తి చేసేలా పనిచేస్తూ రెవెన్యూ సమస్యల నిలిపేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశానుసారం ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వున్నా ప్రజా ప్రతినిధులు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే.. జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# మదనపల్లె ట్రాఫిక్‌పై కార్యాచరణ అమలు చేయాలి

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమల చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మదనపల్లెలో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు, ట్రాఫిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా ఎస్పి దీరజ్‌కనుబిల్లి, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్సు రూట్లు, పార్కింగ్ సమస్యలు, రోడ్ల ఆక్రమణలు, వన్‌వే విధానం తదితర అంశాలపై ఎస్పితో సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోకి భారీ వాహనాలు, ప్రైవేటు బస్సులు, లారీలు ప్రవేశించడం వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందన్నారు. దీనిని నియంత్రించేందుకు పట్టణ శివార్లలోనే బస్సుల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను గుర్తించాలన్నారు. కడప, రాయచోటి, తిరుపతి, బెంగుళూరు మార్గాల నుంచి వచ్చే బస్సులకు ప్రత్యేక రూట్లు కేటాయించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల ఆక్రమణలను గుర్తించి తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు భారీ వాహనాలపై పరిమితులు విధించడం, అవసరమైన చోట్ల తాత్కాలిక డివైడర్లను ఏర్పాటు చేయాలన్నారు. మదనపల్లె నుంచి విజయవాడ, హైదరాబాద్ వైపు వెళ్ళే ప్రైవేటు బస్సులు ప్రధాన కూడలిలో ఎక్కవ స్టాపింగ్స్ నిలవకుండా తక్కువ స్టాపింగ్స్‌ను చేసుకొని ప్రయాణీకులను ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రదాన మార్గాల్లో ద్విచక్రవాహనాల పార్కింగ్ నియంత్రణపై సూచించారు. ప్రైవేటు బస్సు ఆపరేటర్లు, ట్రావెల్స్ నిర్వహకులు, డ్రైవర్లతో త్వరలో సమావేశం నిర్వహించి ట్రాఫిక్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మదనపల్లె డిఎస్‌పి ఎస్.మహేంద్ర, ట్రాఫిక్ సిఐ గురునాథ్, వన్‌టౌన్, టూటౌన్ సిఐలు రాజారెడ్డి, రఫీలు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియంత్రణపై సూచనలు ఇస్తున్న కలెక్టర్

### అంగరంగ వైభవంగా

# దేవుని కడప బ్రహ్మోత్సవాలు

### రేపే బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

రాజంపేట, జనవరి 17 ప్రభాతవార్త :



రేపటి నుంచి దేవుని కడపలో ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మీ ౣ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త కార్యనిర్వహణ అధికారి వి. వీరబ్రహ్మం తెలిపారు. శనివారం ఆయన దేవుని కడప ఆలయాన్ని సందర్శించారు. శ్రీ లక్ష్మీ ౣ వెంక టేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి జేఈవో సమీక్ష నిర్వహించినారు. ఈ నెల 19 నుండి 27 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. జనవరి 18వ తేదీ సాయంత్రం 6 గం.లకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో ఆదేశాలు ఇచ్చారు. 24వ తేదీ ఉదయం 10.30 గం.లకు స్వామి వారి కల్యాణం, 25వ తేదీ రథోత్సవంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని సూచించారు.

**బ్రహ్మోత్సవాల వాహనసేవల వివరాలు**

| | |
|---|---|
| 19.01.2026 | ఉదయం - ధ్వజారోహణం (మీన లగ్నం) రాత్రి - చంద్రప్రభ వాహనం |
| 20.01.2026 | ఉదయం - సూర్యప్రభవాహనం రాత్రి - పెద్దశేష వాహనం |
| 21.01.2026 | ఉదయం - చిన్నశేష వాహనం, రాత్రి - సింహ వాహనం |
| 22.01.2026 | ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి - హనుమంత వాహనం |
| 23.01.2026 | ఉదయం - ముత్యపుపందిరి వాహనం, రాత్రి - గరుడ వాహనం |
| 24.01.2026 | ఉదయం - కల్యాణోత్సవం, రాత్రి - గజ వాహనం |
| 25.01.2026 | ఉదయం - రథోత్సవం, రాత్రి - ధూళి ఉత్సవం |
| 26.01.2026 | ఉదయం - సర్వభూపాల వాహనం, రాత్రి - అశ్వ వాహనం |
| 27.01.2026 | ఉదయం - వసంతోత్సవం, చక్రస్నానం రాత్రి - హంసవాహనం, |

ధ్వజావరోహణం బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, వీజీవో గిరిధర్, టిటిడి డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఆలయ అర్చకులు మయూరం కృష్ణ స్వామి, అర్చకులు, టీటీడీ అధికారుల, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## కుటుంబంలో విషాదం నింపిన సంక్రాంతి సంబరాలు

### -క్రికెట్ ఆడుతూ తనువు చాలించిన యువకుడు

చౌడేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త



పొరుగు రాష్ట్రానికి వెళ్ళి కొలువు వేటలో పడి పండగనాడైన వచ్చి కంటారా చూసి కడుపారా తిండి పెడదామనుకొంది తల్లి...చిననాటి స్నేహితులతో కలసి ఆట పాటలాడి ఊరు జ్ఞాపకాలను మనసు నిండా నింపుకొని కొలువు సాధించి తీరుదామనుకొన్నాడా బిడ్డ... తామొకటి తలచితే దేవుడు మరొకటి తలుస్తాడన్న చందంగా తల్లిదండ్రుల ఆశలపై నీళ్ళు చెల్లుతూ యువకుడు అనంత లోకాలకు చేరుకొన్నాడు... సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని వెంగళపల్లి పంచాయతీ పెద్దూరుకు చెందిన సహదేవరెడ్డి శక్తిక్షేత్రం బోయకొండలో పనిచేస్తున్నాడు. అతని కుమారుడు తేజ(21) పుంగనూరులోని ఎంసివి కాళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణ నిమిత్తం హైదరాబాదుకు వెళ్ళాడు. సొంత ఊరిలో సంక్రాంతి పండుగ నిర్వహిస్తారనీ తేజ గ్రామానికి వచ్చాడు. సంబరాల్లో భాగంగా పాలెంపల్లి సమీపంలోని పొలంలో గత రెండు రోజులుగా క్రికెట్ టోర్నమెంటు ఆడసాగారు. శనివారం యదాప్రకారం అందరూ గ్రౌండుకు చేరుకొన్నారు. స్నేహితులతో కలసి ఫీల్డింగ్ కోసం కీపర్ వెనుక భాగంలో నిల్చొని వున్నాడు. మ్యాచ్ రసవత్తరంగా సాగుతున్న తరుణంలో 5వ ఓవర్‌నందు బ్యాట్స్‌మ్యాన్ బంతిని లెగ్‌సైడ్ మీదుగా సిక్సర్ కొట్టాడు. కీపర్ వెనుకనే వున్న తేజ బాల్ బౌండరీ లైన్ దాటే క్రమాన్ని చూస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పడ్డాడు. గుర్తించిన సహచర క్రికెటర్లు అతన్ని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడికి వెళ్ళే సరికి తేజ మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. అందరితో మంచిగా వుంటున్న తేజ మరణ వార్త వినగానే పెద్దూరు శోక సంద్రమైంది. కాగా మృతదేహాన్ని ఖననం నిమిత్తం సహదేవరెడ్డి సొంత గ్రామమైన మేడికుర్తికి తరలించారు.

### సచివాలయాల ద్వారా

# మెరుగైన సేవలు అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :

గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం పిటిఎం మండలం కాట్నగల్లు గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సచివాలయంలోని ఉద్యోగుల హాజరుపట్టిక, విఆర్‌ఓకు సంబంధించిన రిజిష్టర్‌లను తనఖీ చేశారు. విఆర్ఓ, సర్వేయర్లతో రెవెన్యూశాఖకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. దారి సమస్యలు, రీ సర్వే, ముటేషన్ తదితర రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు అన్ని గ్రామ సచివాలయాల్లోనే పరిష్కారం అయ్యే దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రం, జిల్లా అధికారులు చుట్టూ తిరగకుండా వారి సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కరించామన్నారు. జిల్లా సచివాలయం నుంచి అందుతున్న అర్జీలపై వెంటనే స్పందించి నిర్ధేశించిన సమయంలోనే పరిష్కారం చేయాలన్నారు. సెక్రటరీతో మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజూ ఇంటి చెత్తసేకరన జరుగుతుందా, మూడునెలలకు ఒక్కసారి వాటర్‌ట్యాంకును శుభ్రం చేశారా లేదా అడిగి తెలుసుకొన్నారు. పారిశుద్ధ్యనిర్వహనకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సచివాలయాల ద్వారా ఏర్పాటు చేసిన సేవలన్నింటిని ప్రజలకు సులభతరంగా అందజేయాలన్నారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయపద్దతులపై అవగాహన అవసరం అన్నారు. అగ్రికల్చర్ పాత్ర కీలకం అన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ ఉదయం, సాయంత్రం పేస్ అటెండెన్స్ ఖచ్చితంగా వేయాలన్నారు.

### వర్షపు నీటి పారుదల అభివృద్ధికి

# రూ.31.97 కోట్ల నిధులు మంజూరు



బద్వేల్ అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త

బద్వేలు పురపాలక సంఘ పరిధిలో వర్షపు నీటి పారుదల సజావుగా సాగేందుకు అర్బన్ డెవలప్‌మెంట్ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగం కింద రూ.31 కోట్లు 97 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో పట్టణంలో వర్షపు నీరు నిల్వకుండా ఉండేందుకు అవసరమైన కాలువల నిర్మాణానికి డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఐనాష్ కన్సల్టెన్సీ ప్రతినిధి రాజశేఖర్ తో కలిసి బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి , బీజేపీ నాయకులు బొజ్జ రోషన్న (రిటైర్డ్ ఇరిగేషన్ డీఈఈ) మరియు మున్సిపల్ సిబ్బంది భావనారాయణనగర్ ప్రాంతంలో పర్యటించారు. వర్షపు నీటి కాలువల నిర్మాణం ద్వారా నీరు సమర్థవంతంగా డిస్పోజ్ అయ్యేలా చర్యలు తీసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. అదేవిధంగా పూసలవాడ, మహమ్మద్ కాలనీ, ఐలమ్మ కాలనీ, మడకల వారి పల్లె ప్రాంతాల్లో కూడా వర్షపు నీటి సమస్యలపై పరిశీలన నిర్వహించారు. ఇతర ప్రాంతాల్లో కూడా అవసరమైతే సంబంధిత ప్రజలు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో లేదా మున్సిపల్ కమిషనర్‌కు అర్జీలు సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. అందిన దరఖాస్తులపై సాధ్యసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, రెవిన్యూ డివిజనల్ అధికారి, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు మరియు వివిధ శాఖల అధికారుల సూచనల మేరకు ఫైనల్ డీపీఆర్‌ను సిద్ధం చేయనున్నట్లు పురపాలక అధికారులు వెల్లడించారు.

## కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాన నిందితుని రుయాకి తరలింపు

మదనపల్లి క్రైమ్ జనవరి 17 ప్రభాతవార్త.

కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ ఆంజనేయులు అనారోగ్యానికి గురి కావడంతో తిరుపతి రుయా ఆసుపత్రి కి తరలించారు. రెండు నెలలుగా ఎన్ని రాకెట్ కేసులో నిందితుడిగా ఉన్న డాక్టర్ ఆంజనేయులు మదనపల్లి సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శనివారం అకస్మాత్తుగా గుండెల్లో నొప్పిగా ఉన్నట్లు ఆంజనేయులు తెలపడంతో హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్సలు చేసిన వైద్యులు తిరుపతి రొయ్యక తీసుకెళ్లాలని సూచించారు. దీంతో డాక్టర్ ఆంజనేయులు తిరుపతి ఆసుపత్రికి తరలించారు.

### నేరం జరిగిన వెంటనే సంఘటన స్థలంలోకి

# చేరుకునే విధంగా క్లూస్ టీం బృందాలు ఏర్పాటు

**నేర పరిశోధనలో కీలక ముందడుగు**

**అన్ని పోలీస్ సబ్ డివిజన్లకు క్రైమ్ స్పాట్ వాహనాలు**

**నేరాలను శాస్త్రీయంగా, వేగవంతంగా ఛేదించడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ**

**క్రైమ్ స్పాట్ క్లూస్ టీం వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

కడప క్రైం, జనవరి 17, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డిజిపి ఆదేశాల మేరకు నేరాలను సమర్థవంతంగా అదుపు చేయడంలో భాగంగా వై.ఎస్.ఆర్ జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్‌కు జీపీఎస్ సదుపాయం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలను అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం క్రైమ్ స్పాట్ క్లూస్ టీం ప్రత్యేక వాహనాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో ఏదైనా నేర సంఘటన జరిగితే ఆధారాల సేకరణ కోసం ప్రతి సబ్ డివిజన్‌కు ఒక ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. వేలిముద్రలు, భౌతిక ఆధారాలు, సాంకేతిక ఆధారాలను సేకరించేందుకు అవసరమైన ఆధునిక పరికరాలతో ఈ వాహనాలు పూర్తిగా సన్నద్ధంగా ఉంటాయని, నేర సంఘటన సమాచారం అందిన వెంటనే తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను భద్రంగా సేకరించేందుకు వీలు కలుగుతుందన్నారు.ఈ వాహనాలు 24 గంటలు సేవలందించే విధంగా డ్రైవర్లను కేటాయించడంతో పాటు, ప్రతి వాహనానికి ఒక ఇన్‌చార్జి అధికారితో పాటు ఇద్దరు సిబ్బందిని నియమించి, వారికి ప్రత్యేక శిక్షణ కూడా అందించామని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని 6 పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో మారుమూల గ్రామాల్లో కూడా దొంగతనాలు, హత్యలు, ఇతర తీవ్రమైన నేర సంఘటనలు జరిగిన వెంటనే క్రైమ్ స్పాట్ వాహనంతో పాటు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక పోలీసులకు పూర్తి సహకారం అందిస్తారన్నారు..క్రైమ్ జరిగిన వెంటనే క్రైమ్ స్పాట్ వాహనాలు బృందాలు అక్కడికి చేరుకొని నేర సంఘటనలో ఫింగర్ ప్రింట్స్, సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన వంటి వాటిని సాక్షాదారాలతో సేకరిస్తారని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అడిషనల్ ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యు.సదాశివయ్య, ఆర్ఐలు సోమశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ధర ఉన్నా దిగుబడి లేని కేపీ ఉల్లి...

### అమాంతం పెరిగిన కేపీ ఉల్లి

దువ్వూరు, జనవరి 17, ప్రభాతవార్త:

మండల పరిధిలో రైతులు సాగు చేసిన కేపీ ఉల్లి ధర చెప్పలేనంతగా పెరిగిపోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కేపీ ఉల్లి ధర క్వింటాలకు 10వేల నుండి 14వేల వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. అయితే కేపీ ఉల్లి దిగుబడి మాత్రం అంతంత మాత్రమే ఉంది. వివరాల్లోకి వెళితే...దువ్వూరు మండలంలో మూడీళ్లపల్లె, నీలాపురం, చల్లబసాయి పల్లె, మధిరేపల్లె, చిన్న సింగన పల్లె తదితర గ్రామాల్లో సుమారు 2వేల ఎకరాల్లో కేపీ ఉల్లి పంటను సాగు చేశారు. ప్రస్తుతం ఉల్లి పంట దిగుబడులు చేతికి వస్తున్నాయి. ఇక్కడ రైతులు పండించే కేపీ ఉల్లిగడ్డలు థాయిలాండ్, స్విజర్లాండ్, సింగపూర్ తదితర దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. అందులో భాగంగా దిగుబడి వచ్చే సమయంలో వ్యాపారస్తులు దువ్వూరు, మైదుకూరు, చాగలమర్రి ప్రాంతాలలో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తారు. ఈ ఏడాది వర్షాలు రావడం ప్రకృతి సహకరించకపోవడంతో కేపీ ఉల్లి పంట దిగుబడులు అంతంత మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం దువ్వూరు మండలంలో కేపీ ఉల్లి పంట 2వేల ఎకరాల్లో సాగుచేసిన దిగుబడి మాత్రం ఎకరాకు 3 క్వింటాళ్ల నుండి 30 క్వింటాళ్ల వరకు వస్తుంది. ఎక్కువ భాగం 15 క్వింటాళ్ల లోపే ఎకరాకు దిగుబడి వస్తుండటంతో ధర ఉన్న దిగుబడి లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మూడిళ్ల పల్లెలో ఒక రైతుకు ఎకరా ఉల్లిపంట తీయగా కేవలం 3 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. క్వింటాల్ కు పదివేల రూపాయలు చొప్పున వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. సరుకు నాణ్యతను బట్టి కేపీ ఉల్లి గడ్డలను క్వింటాలకు 10వేల నుండి 14 వేల రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. శనివారం దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామంలో కేపీ ఉల్లిగడ్డలు నాణ్యతగా ఉండటంతో అత్యధికంగా 13600 రూపాయలు క్వింటాలకు చెల్లించి వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఈ ధర వచ్చింది. దిగుబడులు లేకపోవడంతోనే అమాంతం ధరలు పెరిగినట్లు రైతులు భావిస్తున్నారు. గత ఏడాది దిగుబడి లేకపోయినా ధరలు అంతంత మాత్రమే ఉంది. ఈసారి మాత్రం దిగుబడి పూర్తిగా తగ్గిపోయిన ధర అమాంతం పెరిగిపోయింది. వ్యాపారస్తులు 100 కేజీల పేరుతో 118 కేజీలు తీసుకుంటూ ఉల్లిగడ్డలు కొనుగోలు చేస్తున్నారు. ధర ఎక్కువగా ఉండటంతో రైతులు కూడా మార్కెట్ యార్డ్ సౌకర్యం కల్పించాలని కోరడం లేదు. ఏది ఏమైనా గతంలో పెద్ద బళ్ళారి ఉల్లిగడ్డలు సాగు చేసిన రైతులు రారా లేకపోవడంతో పూర్తిగా నష్టపోయారు. ఏపీ ఉల్లి రైతులకు ధర కూడా బాగా ఉండటంతో దిగుబడి వచ్చిన రైతులకు ఈ ధర ఊరట కలిగిస్తుందని చెప్పవచ్చును. ప్రభుత్వం ఈ ఏడాది ప్రకృతి సహకరించి ఉంటే ఈ మాత్రం ధరలు ఉండి రైతుకు లాభం వచ్చేది. ప్రస్తుత ధరల వల్ల కొద్ది మంది రైతులకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చును. కొంతమంది రైతులకు ఎకరాకు 50 నుండి 60 క్వింటాల్ల దిగుబడి కూడా వస్తుందని రైతులు చెబుతున్నారు ఎకరాకు 80వేల రూపాయలు ఖర్చు వస్తుందని తక్కువ పండే రైతులకు అంతంత మాత్రమే ఉంటుందని, 15 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చిన రైతులకు కొద్ది మేర లాభాలు వచ్చే అవకాశాలు ఉందని రైతులు తెలిపారు.





## హత్య కేసు మిస్టరీని చేదించిన పోలీసులు

కడప క్రైమ్, జనవరి 17, ప్రభాతవార్త:



బద్వేల్ రూరల్ పి యస్ పరిధిలో జరిగిన హత్య కేసును చెందించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు 11న మధ్యాహ్నం 11 గోపవరం మండలం, శ్రీనివాసపురం గ్రామం సమీపంలోని సత్య టౌన్‌షిప్ వెంచర్ వద్ద. మూడే శ్రీవాణి రిపోర్టు.

నిందితుల పేర్లు : 1) మూడే చిన్న గురవయ్య 2) మూడే నడిపి గుర్రయ్య ప్రస్తుతం బెంగళూరులో ఉంటున్నారు.

**మృతుడు/గాయపడిన వారి వివరాలు :** మృతుడు: మూడే చిన్న గుర్రయ్య (42 సం.) గాయపడిన వ్యక్తి: మూడే పెద్ద గుర్రయ్య (53 సం.), తండ్రి: పెద్ద తిరుమలయ్య, నివాసం: ఈ. రామాపురం, కలసపాడు మండలం. ప్రస్తుతం ఇంకా చికిత్స పొందుతూ వున్నాడు.

విచారణలో వెల్లడైన అంశాలు: A1 అయిన టిచర్ గుర్రయ్యకు అతడి తమ్ముడు అయిన మృతుడు గత 10 ఏళ్లుగా సుమారు 20 లక్షల రూపాయల వరకు అప్పు ఇచ్చి ఉన్నాడని, అయితే ఇటీవల అతడి పెద్దన్న అయిన పెద్ద గుర్రయ్య (గాయపడ్డ వ్యక్తి) మాటలు విని, మృతుడు అప్పు తిరిగి ఇవ్వమని అవమానకరంగా దూషిస్తు ఉండటంతో, తాను అబద్రతా భావానికి గురియై, వారిద్దరిపై కక్ష పెంచుకుని, బెంగుళూరులో ఉంటున్న తన రెండవ అన్న అయిన నడిపి గురయ్య తో కలిసి చిన్న గురయ్యను హత్య చేశారు. అడ్డువచ్చిన పెద్దన్న పెద్ద గురయ్యపై కూడా హత్యాయత్నం చేసి, అతడి తలవెనుక అవే సుత్తులతో తీవ్రంగా గాయపరిచి, వారు రక్తపు మడుగులో కింద పడిపోగా ఇద్దరు మరణించారని భావించి అక్కడి నుండి పారిపోయి దూర ప్రాంతానికి వెళ్లినట్లు, చిన్న గురయ్య చనిపోయినట్లు, పెద్ద గురయ్య తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో ఉన్నాడని, పోలీసులు తమగురించి తీవ్రంగా వెదుకుతున్నారని తెలుసుకొని బద్వేలుకు వస్తు వుండగా, గరుడయ్య సత్రం వద్ద బద్వేలు రూరల్ సి.ఐ అరెస్టు చేయడం జరిగింది. విచారణలో నిందితులు ఇద్దరు తమ నేరాన్ని అంగీకరించారు. ఘోరమైన హత్య కేసును చాలెంజ్‌గా తీసుకుని, మైదుకూరు DSP, బి. రాజేద్ర ప్రసాద్ కేసును అతి త్వరగా ఛేదించి, ముద్దాయిలను అరెస్టు చేసిన బద్వేలు రూరల్ సి.ఐ. వి. క్రిష్నయ్య మరియు యస్.ఐ. రీ. శ్రీకాంత్ మరియు వారి సిబ్బందిని జిల్లా షెల్కే నచికేత్ విశ్వనాథ్, అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దువ్వూరు, జనవరి 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 4 సబ్ స్టేషన్ ల పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ రాజకుమార్ తెలిపారు. దువ్వూరు, చిన్న సింగన పల్లె, జిల్లెల్ల, కాన గూడూరు సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

# కాలేటి వాగు డ్యామ్ వద్ద జలహారతి ఇచ్చిన బీటెక్ రవి

పులివెందుల,జనవరి 17, ప్రభాతవార్త :
పులివెందుల నియోజకవర్గ పరిధిలోని కాలేటి వాగు డ్యామ్ వద్ద శనివారం బీటెక్ రవి ప్రత్యేక జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కాలేటి వాగులో సాగునీరు సమృద్ధిగా ప్రవహిస్తోందని, ఈ నీటి లభ్యత ఫిబ్రవరి 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. దీని ద్వారా స్థానిక చెరువులను నింపుకోవడంతో పాటు, కాలువల ద్వారా పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందుతుందని పేర్కొన్నారు. పూడిక మరియు పిచ్చి మొక్కలతో నిండిపోయిన పిల్ల కాలువలను వారం రోజుల్లోగా పూర్తిగా శుభ్రం చేయించి, రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని బీటెక్ రవి హామీ ఇచ్చారు. అలాగే అధ్వాన్నమైన, చెరుకొన్ పల్లి పరిధిలోని మూడు ప్రధాన చెరువులను నింపేందుకు ఉన్న అడ్డంకులను తొలగించి, వారం రోజుల్లో అవసరమైన ప్రొసీడింగ్స్ మంజూరు చేయిస్తామని తెలిపారు. హంద్రీ-నీవా (హెచ్ ఎన్ ఎస్ ఎస్) ప్రాజెక్ట్ ద్వారా పులివెందుల మండలంలోని ఎర్రబల్లి చెరువుకు నీటిని మళ్లించడంతో ఆ ప్రాంతంలో భూగర్భ జల మట్టం గణనీయంగా పెరిగిందని, దీని వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. కాలువల లైనింగ్ పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 400 కోట్ల రూపాయలను మంజూరు చేశారని, ఈ పనులు పూర్తయితే నీటి ప్రవాహ వేగం పెరిగి తక్కువ సమయంలోనే చెరువులను నింపే అవకాశం ఉంటుందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసే భారీ ప్రాజెక్టుల కంటే, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తే రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని బీటెక్ రవి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చక్రాయపేట మండల టీడీపీ ఇంచార్జ్ మహేశ్వర రెడ్డి, లోమడ భాస్కర్ రెడ్డి, లోమడ రవీంద్ర రెడ్డి (బాబు రెడ్డి), కాలేటి వాగు చైర్మన్ లోమడ రామిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఆదిత్యరెడ్డిని కలిసిన పలువురు వైఎస్ఆర్సిపి యువ నాయకులు



బద్వేల్ అర్బన్ జనవరి 17 ప్రభాతవార్త :
బద్వేల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరాయంగా కృషి చేస్తున్న ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి సేవలు అభినందనీయమని నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు, శనివారం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, వైయస్సార్సీపి యువ నాయకులు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, దేవసాని గోపినాద్ రెడ్డి తో పాటు పలువురు నాయకులను శనివారం సాయంత్రం బద్వేల్ మండలం బయనపల్లి కి చెందిన జిల్లా సేవాదల అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ రవికుమార్ రెడ్డి, సర్పంచ్ వేణు, సోషల్ మీడియా పంచాయతీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, వార్డు మెంబర్స్ సభ్యులు సుబ్బిరెడ్డి, విభజన అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, బద్వేల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు,అనంతరం పలు విషయాల గురించి వారితో చర్చించారు, ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# వైభవంగా గౌరమ్మ గ్రామోత్సవం

సిద్ధవటం, జనవరి 17 ప్రభాతవార్త :



సంక్రాంతి వేడుకల్లో భాగంగా గౌరమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు, నిర్వహించి మేళ తాళాలతో వైభవ హితంగా గ్రామోత్సవం నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు జనసేన సమ న్వయకర్త అతికారి కృష్ణ ఆర్థిక సహాయం అందించారు సందర్భంగా శనివారం, కార్య నిర్వాహకుడు చిన్న బయన్న మాట్లాడుతూ సంక్రాంతి వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన సిద్ధవటం చెంచులక్ష్మి ఎస్టీ కాలనీలో గత పది రోజులుగా గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువ స్త్రాలతో భాజా భజంత్రీలతో ప్రధాన రహదారి నుండి, భారీజన సంద్రోహం మధ్యపెన్నా నదిలో నిమజ్జనం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద బయన్న, ఎస్ టి కాలనీ నివాసులు మహిళలు పెద్ద ఎత్తున గ్రామోత్స వంలో పాల్గొన్నారు.

# జబ్బవాపు వ్యాధితో పాడిఆవు మృతి

తంబళ్లపల్లె జనవరి 17 ప్రభాతవార్త :
తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి పంచాయతీ దండువారిపల్లె కు చెందిన పాడి రైతు వంకోళ్ల చిన్న వెంకటరమణ కు చెందిన సుమారు రూ 70 వేల విలువ చేసే పాడి ఆవు జబ్బ వాపు వ్యాధితో మృతి చెందింది. పాడిఆవు గత నాలుగు రోజులుగా తీవ్ర స్వస్థతకు గురై స్థానిక కన్నెమడుగు పశు వైద్య డాక్టర్ విక్రమ్ రెడ్డి, జె విఓ శ్రీనివాసులు వైద్య చికిత్సలు అందించిన ఫలితం లేక శనివారం ఉదయం ఆవు చనిపోయింది. జీవనాధారమైన పాడియావు మృతి చెందడంతో వెంకటరమణ కుటుంబం తీవ్ర ఆవేదన కు గురైంది. పాడి ఆవు ఇచ్చే పాల దిగుబడితో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక రాజకీయ నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# కుటుంబ సభ్యులు ఆత్మహత్యా ప్రయత్నం

సుండుపల్లి,జనవరి 17,ప్రభాతవార్త :



మండల పరిధిలోని ర్నాచవాండ్లపల్లిలో నివాసముంటున్న బత్తల రామకృష్ణ, బత్తల జయన్న కుటుంబ సభ్యులు దాదాపు 100 సంవత్సరాలుగా తమ స్వంత భూమి అనుకొని నివసిస్తూ, షెడ్ వేసుకొని జీవనం కొనసాగిస్తున్నామనియు, మాకు ప్రభుత్వం వారు కొంత డికెటి ఇచ్చి ఉన్నారనియు సదరు భూమిని అనుకోని కొంత ప్రభుత్వ ఉండిన దనీయు మా కుటుంబం ఏడు కుటుంబాలు కలిగి ఉన్నామనియు, సదరు భూమిలో కుటుంబ పోషణకు చిల్లర అంగడి పెట్టు కొని జీవిస్తున్నామనియు, అయితే సంబంధిత రెవెన్యూ యంత్రాంగం దౌర్జన్యంగా మా నివాస గృహాన్ని మరియు అంగడిని తొలగించడానికి ప్రయత్నించడం జరిగిందని,కోర్టునుంచి ఉత్తర్వులు తెచ్చుకొన్నామని చెప్పిన వినకుండా కొంత భాగం పెరికి వేసినరాని వారు తెలియజేసారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన జయన్న కుటుంబ సభ్యులు పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని జోక్యం చేసుకుని ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్నారు. ప్రస్తుతం కుటుంబ సభ్యులను పోలీసులు విచారిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ మెడ నుంచి బంగారు గొలుసు చోరీ

ముద్దనూరు, జనవరి 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామ సమీపంలో తోట దగ్గరికి వెళ్లి వస్తున్న మహిళ మెడలో నుంచి శనివారం నాడు ఉప్పులూరు వైపు నుంచి బైక్ పై ముద్దనూరు వైపుకు వెళుతున్న ఇద్దరు వ్యక్తులు ముకానికి మాస్కులు ధరించి సుమారు మూడు తులాలు ఉన్న బంగారు చైను మెడలో నుంచి లాక్కు వెళ్లినట్లు బాధితురాలు బసమ్మ వివరించారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు బాధిత మహిళ అమ్మగారి ఊరు కావడంతో సంక్రాంతి వేడుకలకు వచ్చి తోట దగ్గరికి వెళ్లి బాధిత మహిళ, మరో మహిళ, ఇరువురు తిరిగి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. బాధిత మహిళ కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సీఐ నగేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చౌడేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదొనకు చెందిన కొమ్ము శ్రీనివాసులు(52)కూలీ పనులు చేసుకొంటూ జీవిస్తున్నాడు. ఈక్రమంలో సొంత పనిమీద చౌడేపల్లికి వచ్చాడు. ఇక్కడ పనిముగించుకొని రాత్రి బస్సులో బయలుదేరాడు. చౌడేపల్లి-తిరుపతి ప్రధాన రహదారిలో శింగిరిగుంట స్టేజీవద్ద బస్సు దిగి నడుచుకొంటూ వెళ్ళాడు. వెనుకనే గుర్తు తెలియని వాహనం శ్రీనివాసులును ఢీకొని వెళ్ళి పోయింది. తలకు బలమైన గాయమై అతను రోడ్డు మీద పడ్డాడు. గుర్తించిన వాహన దారులు పోలీసులకు సమాచారమందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అతన్ని పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాసులు మృతి చెందాడు. మృతుని భార్య ఓబులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృత దేహాన్ని అక్కడే పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# పలగార్లపల్లిలో అగ్ని ప్రమాదం

చౌడేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త



కాలిబూడిదైన వస్తువులు

మండలంలోని కాగతి పంచాయతీ పలగార్లపల్లిలో అగ్ని ప్రమాదం సంభవించి రూ. లక్ష వరకు ఆస్థినష్టం సంభవంచిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు... పలగార్లపల్లికి చెందిన రెడ్డెమ్మ ఐసిడిఎస్‌లో ఆయాగా పనిచేసుకొంటూ పూరిగుడిసెలో నివసిస్తోంది. ఆమె కుమారుడు ఆన్‌లైన్‌లో ఉద్యోగ అన్వేషణలో వున్నాడు. ఈమేరకు అతనికున్న ల్యాప్‌ట్యాప్‌ను ఇంట్లో ఛార్జింగ్‌కు వుంచాడు. శుక్రవారం రాత్రి అందరూ సంక్రాంతి సంబరాల కోసం ఊరి బయటకు వెళ్ళారు. ఆ సమయంలో గుడిసెల్ ఏర్పడ్డ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ మూలంగా గుడిసె నుంచి మంటలు చెలరేగాయి. గుర్తించిన గ్రామస్తులు మంటలను అదుపు చేసారు. అప్పటికే ఇంట్లో వున్న రూ. 50వేల నగదు, ల్యాప్‌ట్యాప్, నిత్యావసర సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయని బాధితురాలు వాపోయింది. మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) బాధితురాలికి ఆర్థికసాయం చేసారు.

# జవాను రాజశేఖర రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలి

కురబలకోట జనవరి 17 ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో మరణించిన జవాను రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ భక్తవత్సలం రెడ్డి, మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడులు కోరారు. శనివారం వారు ముదివేడు గ్రామం తూపల్లిలోని జవాను రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవాను కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ వారికి మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆ కుటుంబానికి వారు భరోసా ఇచ్చారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్బాష కూడా జవాన్ కుటుంబానికి ఇంటి నివేశన స్థలము మదనపల్లి ప్రాంతంలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. సెక్రటరీ సుబ్బరాయుడు, మాజీ సైనిక అంగళ్లు సుధాకర్, మాజీ సైనికులు, తూపల్లి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మినుము, మొక్కజొన్న, పంటలపై సూచనలు

మైదుకూరు, జనవరి 17, ప్రభాతవార్త:



మైదుకూరు మండలంలోని మిట్టమానుపల్లె మరియు పప్పనపల్లె గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్ రెడ్డి రైతులకు మినుము, మొక్కజొన్న,పంటలపై పలు సూచనలు చేశారు. గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో చర్చించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు,గురించి కూడా వివరించారు. గ్రామము లోని రైతులు అందరూ రైతు సేవ కేంద్రం నందు పాస్ బుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని వెళ్లి తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలి అని తెలియజేశారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది ప్రభుత్వం ద్వారా అందించే వ్యవసాయ అనుబంధ పథకాలకు తప్పని సరి అని తెలియజేశారు.ప్రస్తుతం రబీ పంట నమోదు కార్యక్రమం జరుగుతున్నది. రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ తమ పరిధి లో ఉన్న గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సెరికల్చర్ అధికారి గుర్రప్ప,వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# యువకుడు అనుమానస్పద మృతి

పీలేరు, జనవరి 17 ప్రభాతవార్త:
అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె పంచాయతీ గాండ్లపల్లె వద్ద చోటుచేసుకుంది. వివరాలు శుక్రవారం సాయంత్రం గాండ్లపల్లె హరిజనవాడ సమీపంలోని కాటంరాజువద్ద సంక్రాంతి కనుమ పండుగ నిర్వహించారు. ఈ ప్రాంతంలో గుర్తుతెలియని యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెంది ఉండడాన్ని శనివారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు ఎవరైంది ఎలాంటి ఆధారాలు లేవని ఎస్ఐ ఎస్.రహీమ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నిజమైన భూసంస్కరణ వాది జ్యోతిబాసు



బ్రహ్మంగారిమఠం జనవరి 17 ప్రభాతవార్త:
సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నందు నేడు జ్యోతిబసు 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో జ్యోతి బసు ముఖ్యమంత్రి గా ఆయన నాయకత్వంలో 25లక్షల ఎకరాలు పేదలకు పంచారని 25లక్షల ఎకరాలు కౌలుదారులకు మంజూరు చేశారని వారు కొనియాడారు. బెంగాల్ నందు వరుసగా 5 దపాలు అధికారంలోకి రావటంతో జ్యోతిబసు పాత్ర ఆమోఘమయినదని వారన్నారు. ప్రధానమంత్రి పదవిని అధిరోహించవలసి వచ్చిన పార్టీ నిర్ణయానికి కట్టుబడి పదవిని వదులుకున్నాడని కమ్యూనిస్టులకు పార్టీ నిర్ణయమే తప్ప వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని పార్టీ నిర్ణయమే శిరోధార్యం అని ఆచరనలో చూపిన గొప్ప వ్యక్తని 5,దపాలు ముఖ్యమంత్రిగా ఉన్న అవినీతి మచ్చలేకుండా ఆదర్శ వంతనేతగా జీవించాడని ఆయన బాటలో నేటి యువత నడవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొరకుమ్మి గురుబ్రహ్మం, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, కార్యకర్తలు శీను, చిన్నప్ప, నాయుడు, అరవింద్, గురయ్యలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి,

మైదుకూరు, జనవరి 17, ప్రభాతవార్త:



శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా మైదుకూరు శ్రీ కృష్ణ దేవరాయల కూడలిలో పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ మాచనూరు. చంద్ర, వారితోపాటు ఏ.పి శ్రీనివాసులు, బెల్లం బుజ్జి, సుబ్బారావు ,సుధీర్, సురేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్స్‌ను కాంట్రాక్టు లెక్చరర్లుగా గుర్తించాలి

## కడపలో రాష్ట్ర స్థాయి సమావేశంలో సంఘం డిమాండ్



ఎడ్యుకేషన్ జనవరి 17 ప్రభాతవార్త :
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను కాంట్రాక్టు లెక్చరర్లుగా గుర్తించాలని అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారావు డిమాండ్ చేశారు.శనివారం కడపలో జరిగిన అతిథి అధ్యాపకుల రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్, పార్ట్‌టైం, కాంట్రాక్టు లెక్చరర్లతో సమానంగా తాము పూర్తి స్థాయిలో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేరు మాత్రం గెస్ట్ లెక్చరర్ అయినప్పటికీ, కళాశాలల్లో పూర్తి కాలం పనిచేస్తున్నామని పేర్కొన్నారు.గత తొమ్మిదేళ్లుగా కేవలం రూ.10 వేల చొప్పున అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత ప్రభుత్వం అతిథి అధ్యాపకుల వేతనాన్ని పెంచినప్పటికీ, ఆ పెరిగిన వేతనాన్ని రాష్ట్రంలోని అన్ని అతిథి అధ్యాపకులకు పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయిలో నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీని కూడా నియమించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేష్ బాబు, ఉపాధ్యక్షుడు కుమార్‌తో పాటు పలువురు అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

వేంపల్లె: జనవరి 17 (ప్రభాత వార్త)



వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై. రంగారావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు ఎస్సీ కాలనీ వద్ద, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రంగారావు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, కానిస్టేబుల్ శ్రీనాథ్ రెడ్డి, నాయబ్ రసూల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దస్తగిరి స్వామి దర్గా అభివృద్ధికి కృషి చేయండి

వేంపల్లె: జనవరి 17 (ప్రభాత వార్త)
దస్తగిరి స్వామి దర్గా అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని చింతలమడుగు పల్లి గ్రామ ప్రజలు జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి ని కోరారు. శనివారం చింతలమడుగు పల్లె గ్రామ ప్రజలు సింగారెడ్డి జయ రామి రెడ్డి స్వగృహానికి వెళ్లి దర్గా అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. చింతలమడుగు పల్లి సమీపంలోని గుట్ట పై వెలసిన దస్తగిరి స్వామి దర్గా కు వెళ్లడానికి సరిగా దారిలేదని, అలాగే విద్యుత్ సరఫరా లేదని తెలిపారు. అలాగే దర్గా అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి స్పందించారు. దర్గా లో నెలకొన్న సమస్యలను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి దర్గా అభివృద్ధి కి కృషి చేస్తానని జయరామిరెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సర్పంచ్ ల సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, టీడీపీ యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి (బుజ్జి), జ్యోతి రెడ్డి, ఆకుల సురేష్, కమాల్ బీ, నజిమున్, బాబులు, నాగేశ్వరి, వరాలు, ఉస్సేనమ్మ, లక్ష్మిదేవి, హిమాంబి తదితరులు ఉన్నారు.



# డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కేసు చేదించిన పోలీసులు

బద్వేలు, జనవరి 17, ప్రభాతవార్త
పట్టణానికి చెందిన న్యాయవాది పి.వి.ఎన్. ప్రసాద్ ఫిర్యాదు మేరకు నేరగాళ్లు పోలీస్ అధికారులు, కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులుగా నటిస్తూ బాధితుడిని కల్పిత 'డిజిటల్ అరెస్ట్'లో ఉన్నట్లు నమ్మించిన విషయం తెలిసిందే.నకిలీ సుప్రీంకోర్టు పత్రాలు, తప్పుడు క్రిమినల్ కేసుల భయం, అరెస్ట్ కేసులో, ఇంటర్‌స్టేట్ మ్యూల్ అకౌంట్లు, క్రిప్టో కరెన్సీ లాండరింగ్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉందని మరియు నాన్‌బెయిలబుల్ వారెంట్ బెదిరింపులతో పాటు నిరంతర డిజిటల్ నిఘా ద్వారా బాధితుడిపై ఒత్తిడి తెచ్చారు. ఈ విధంగా 08.09.2025 నుండి 04.12.2025 వరకు బాధితుడి నుండి మొత్తం రూ.72,68,039/లను బలవంతంగా వసూలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం, బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో పనిచేస్తున్న సైబర్ మోసం గ్యాంగ్‌ను గుర్తించి వారిపై దర్యాప్తు చేపట్టి కేసును పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. కేసును అత్యంత త్వరగా చేదించిన అర్బన్ సి ఐ, ఎస్ ఐ ,సైబర్ క్రైమ్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ముగిసిన పుష్య మాసం పూజా కార్యక్రమం

గోపవరం. జనవరి. 17. ప్రభాతవార్త.



మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణ స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ 24/ 01/2026వ తేది నుంచి మాఘ మాసం ప్రారంభం అవుతుంది, మాఘ మాసంలో స్వామివారికి విశేష అభిషేకాలు పూజా కార్యక్రమం లు అలాగే పలు రకాల నదుల గంగా జలాలతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమంలు ఉంటాయి అని మాఘ మాసంలో స్వామివారి అభిషేకం,పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి యమగండము,వాహన గండ, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు,సర్ప దోషాల,రాహు కేతు దోషాలు తొలగి పోతాయి అని అలాగే దాంపత్య సమస్యలు,సంతాన సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలం లో నెరవేరుతాయి కావున భక్తులందరూ మాఘ మాసంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభిషేకం,పూజ కార్యక్రమం పాల్గొని స్వామి వారి సంపూర్ణ ఆశీర్వచనం స్వామి వారి గంధం రక్ష స్వీకరించవలసినదిగా స్వామివారు తెలియజేశారు,తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన క్రీ"శే"నల్లపోతుల. మురళి కృష్ణ నాయుడు ధర్మపత్ని మంజుల వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ నరసింహ పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు చిరస్థాయి గౌరవం



వేంపల్లి జనవరి 17(ప్రభాత వార్త)
దేశ భాషలందు తెలుగు లెస్స అని, తెలుగుభాష, జాతి, వైభవాన్ని ప్రపంచ నలుమూలల తెలియజేసిన విజయనగర సామ్రాజ్య వీరులు, అఖండ భారత మహా చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అని జనసేన నాయకులు దాసరి రవిశంకర్ కొనియాడారు. శనివారం శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా కడపలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు పాలన తెలుగు జాతికి స్వర్ణయుగమని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎనలేని గౌరవం తీసుకొచ్చిన మహానుభావుడిగా శ్రీ కృష్ణ దేవరాయలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అష్టదిగ్గజాల ద్వారా తెలుగు సాహిత్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. నేటి యువత ఆయన జీవితం, పరాక్రమం, పరిపాలనా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో మధుసూదన్ రాయల్,లక్ష్మి నారాయణ రాయల్,సుదర్శన్ రాయల్ తదితరులు ఉన్నారు.

# సైబర్ క్రైమ్‌ను చేధించిన బద్వేలు సీఐ, ఎస్ఐని అభినందించిన ఎస్పీ

బద్వేలు అర్బన్, జనవరి 17 (ప్రభాత వార్త):





ఇటీవల బద్వేలు పట్టణానికి చెందిన ఓ న్యాయవాది సైబర్ నేరగాళ్ల నుంచి దాదాపు 72 లక్షలు పోగొట్టుకుని బద్వేలు అర్బన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటనను తక్కువ సమయంలో జిల్లా ఎస్పీ, డిఎస్పీల సహకారంతో కేసును చేధించిన అర్బన్ సీఐ లింగప్ప ,ఎస్ఐ సత్యనారాయణ , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది శివశంకర్‌రావు, ఓబులేసు, ఏఆర్‌పీసీ ఆంజనేయ ప్రసాద్, మరియు పలువురిని అభినందిస్తూ వారి అసాధరణ సేవలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అర్బన్ సీఐ లింగప్ప బాధ్యతలు చేపట్టిన సమయంలో పట్టణంలోని వెంకటయ్య నగర్‌లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆయన ఎంతో చాకచక్యంగా వ్యవహరించి బాధితులకు పోగొట్టుకున్న వస్తువులను అందించి పట్టణ ప్రజల అభినందనలు పొందారు. ఈ ఘటన మరువక ముందే అతి పెద్ద క్రైమ్ అయినటువంటి న్యాయవాది కేసులో సైబర్ సిబ్బందితో కలిసి కేసును ఛాలెంజింగ్‌గా తీసుకుని పరిష్కరించడం సాధారణ విషయం కాదని దీనిపై ప్రజలు, నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !

**అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది.** ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు ఒదరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి. ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

✦ అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం. ✦ వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు. ✦ వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

## మంచినీటి పైపుల లీకేజీలకు మరమ్మతులు

తొండూరు జనవరి 17 ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలోని వీధిలో శనివారం మంచినీటి పైపుల లీకేజీలకు మరమ్మతులకు సంబంధించిన పనులు చేపట్టారు. రెండు రోజుల క్రితం పైపులైన్ లీకేజీలతో వృథాగా పోతున్న నీటి కారణంగా పంచాయతీ అధికారులు లీకేజీ అయిన పైపులకు మరమ్మతులు చేపట్టారు. వారి సిబ్బంది లీకేజీ అయిన పైపులను తొలగించి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ప్రజలకు తాగునీటిని అందించే నీటి పైపు లైన్‌లలో ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా సిబ్బంది జాగ్రత్త పడాలన్నారు. ప్రజలకు ప్రతినిత్యం నీటితో అవసరాలు ఉంటాయి కనుక ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడుకొని వాటిని దుర్వినియోగపరచరాదని తెలియజేశారు.

## 20న శ్రీ నిత్యపూజాస్వామి తలనీలాల వేలం

సిద్ధవటం జనవరి 17 ప్రభాతవార్త

లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్యపూజాస్వామి దేవస్థానం సంబంధించిన మహాశివరాత్రి సందర్భంగా 14 నుండి 16 వరకు అనగా 3 రోజులకు గాను భక్తులు సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 3 మరియు 10 తేదీన నిర్వహించగా సరైన పాట రానందువలన వాయిదా వేయడం జరిగినది దానిని తిరిగి ఈ నెల 20వ తేదీ మంగళవారం ఉదయం 11:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ మరియు ధర్మ కర్తల మండలి రాజేంద్రప్రసాద్ ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ తెలియజేశారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు తలనీలాలకు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు, మిగిలిన షరతులు వేలంపాట సమయంలో తెలియజేస్తాము అని తెలిపారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్త దారుణ హత్య

### బాధితుడిపైనే కేసు నమోదు.. చికిత్స పొందుతూ మృతి

పీలేరు జనవరి 17 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న దృశ్యం

నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే యరప తినేని శ్రీనివాసరావు, సీఐ బెదిరింపులకు భయపడి వందలాదిమంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఇప్పటికీ గ్రామం బయటే ఉన్నారన్నారు. ఇలాంటి సమయంలో అనారోగ్యంతో ఉన్న భార్యను చూసేందుకు వచ్చిన మందా సాల్మన్ ను కొందరు రాడ్లతో కొట్టి హత్యచేశారని చెప్పారు. ఇక్కడ సాల్మన్ను చంపేస్తే చంద్రబాబు నారావారిపల్లెలో కూర్చుని సంక్రాంతి వేడుకలు చేసుకుంటున్నారని విమర్శించారు. హంతకుల్లో ఒక్కరినైనా ఇప్పటివరకు అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. 2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చినరోజు నుంచి దళితుల మీద దాడులు పెరిగి పోయాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్, అన్నమయ్య జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు యుగంధర్, అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ విభాగం ప్రధాన కార్యదర్శి శామ్యూల్, కలికిరి మండలం సోషల్ మీడియా అధ్యక్షులు భాను ప్రకాష్, మైనార్టీ కార్యకర్త ఆఫ్రుద్దీన్ పాల్గొన్నారు.

## చింతపండుకు జిఐ ట్యాగ్ దరఖాస్తుకు మిట్స్ మద్దతు

కురబలకోట జనవరి 17 ప్రభాతవార్త



మదనపల్లి ప్రాంతంలో లభించే చింతపండుకు జిఐ ట్యాగ్ దరఖాస్తుకు మీట్స్ యూనివర్సిటీ మద్దతు తెలిపింది. ప్రతి ఏటా చింతపండు దిగుబడి గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో చింతపండు భౌగోళిక సూచిక ట్యాగ్ కోసం అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ సాయి టామరిండ్ సొసైటీ వారి తరపున జివి ట్యాగ్ దరఖాస్తును చెన్నైలోనే భౌగోళిక సూచికల రిజిస్ట్రీ ఐపిఆర్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ .సి .యువరాజు తెలిపారు. యూనివర్సిటీలోనే మీట్స్ ఇంటి లెక్చువల్ పాపర్టీ పి సిలిటేషన్ సెంటర్ మద్దతుతో మదనపల్లి పరిసర ప్రాంత చింతపండుకు భౌగోళికంగా సూచిక ట్యాగ్ కోసం అధికారికంగా దరఖాస్తు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన శ్రీ సాయి టామరిండ్ సొసైటీ, మదనపల్లి మీట్స్ ఇంటిలిక్యువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ ,మరియు మీట్స్ ఆర్అండ్‌డి సెల్ బృందాలను మీట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్ చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సర్ ఎం.ద్వారకనాథ్, అడ్వైజర్ డాక్టర్ తులసి రామ్ నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్ పి శివయ్య, ఉత్పత్తిదారుల సొసైటీ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం, క్రిస్టియన్లకు రిజర్వేషన్లు అమలు చేయాలి

### బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీచందు

ముస్లిం, క్రిష్టియన్లకు జనాభా దామాసి ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో బహుజన సేన ఆధ్వర్యంలో ముస్లిం, క్రిష్టియన్ల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సొంత అజెండాలు కాదు, రాజకీయ అభిప్రాయాలు కాదు, భారత రాజ్యాంగమే సర్వోన్నతం అన్నారు. ముస్లిం క్రిష్టియన్లకు మతపరమైన దాడులు పట్ల ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలన్నారు. దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. తెలంగాణ, కర్నాటక, రాష్ట్రాల్లో మతపరమైన దాడులు పట్ల నిర్ణయాలు తీసుకుని ముందుకు వెలుతున్నాయన్నారు. మన రాష్ట్రంలో కూడా దాడులు అరికట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఐ, సిపిఎం నాయకులు క్రిష్ణప్ప, శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి దేశాన్ని విచ్చిన్నం చేస్తున్నాయని తెలిపారు. అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులపైన దాడులకు పాల్పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముస్లిం, క్రిష్టియన్ జనాభా నివృత్తి ప్రకారం అన్ని రంగాల్లో విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సదస్సులో ముస్లిం ఐక్యవేధిక సయ్యద్ ఖలీల్, షమీంఅస్లాం, మహమ్మద్‌షలీం, రఫి, మహమ్మద్, బహుజనసేన నాయకులు జయశంకర్, భానుప్రకాష్, ముస్లిం, క్రిష్టియన్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎంచే పోష్టర్ల ఆవిష్కరణ

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :

నూతన ఉపాధిహామీ చట్టం రద్దు, గ్రామీణ ఉపాధిహామి చట్టం పునరుద్ధరణ చేయాలని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 21వరకు సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి ఉపాధి ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. కూలీలకు పనిదినాలు పెంపు, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఎం చేస్తున్న ఇంటింటా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, నరసింహా, ప్రభావతి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రీమియం లీగ్(జి.పి.ఎల్) విజేతగా కలికిరి ఆల్ఫ మావేక్స్

పీలేరు, జనవరి 17 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం గండ బోయినపల్లి ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 5వ నుంచి నిర్వహించబడింది. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 24 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాభిమానులను ఉత్కంఠకు గురి చేశాయి. గ్రామీణ స్థాయిలో క్రికెట్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. శనివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కలికిరి ఆల్ఫ మావేక్స్ జట్టు నిర్ణీత ఓవర్లలో 213 పరుగులు చేసి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన గండబోయినపల్లి బ్లాక్ బాయ్స్ జట్టు ప్రత్యర్థి బౌలర్ల ధాటికి తట్టుకోలేక 13 ఓవర్లలోనే ఆలౌట్ అయి ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అధిక స్ట్రైక్‌రేట్ నమోదు చేసిన సాయి సంతోష్ (కలికిరి ఆల్ఫ మావేక్స్) బెస్ట్ బ్యాట్స్‌మన్ అవార్డు సొంతం చేసుకోగా, టోర్నమెంట్ మొత్తం 12 వికెట్లు పడగొట్టి ప్రతిభ చాటిన మహబూబ్ బాషా (గండబోయినపల్లి బ్లాక్ బాయ్స్) బెస్ట్ బౌలర్గా ఎంపికయ్యాడు. టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శనతో కలికిరి ఆల్ఫ మావేక్స్ విజేతగా నిలిచింది.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవానికి వాల్మీకిపురం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలైన కలికిరి ఆల్ఫ మావేక్స్ జట్టుకు రూ. 30,000 నగదు బహుమతి మరియు కప్పు, రన్నరప్ గండబోయినపల్లి బ్లాక్ బాయ్స్ జట్టుకు రూ.15,000 నగదు బహుమతి మరియు కప్పు అందజేశారు. ఈ సందర్భంగా కంభం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. యువతకు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌కు స్పాన్సర్లుగా వ్యవహరించిన పులి సత్యనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి సహకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ దొరబాబు రెడ్డి, మహమ్మద్, అభి, శ్రావణ్, రాజ రెడ్డి, క్రీడాభిమానులు, గండబోయినపల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## పాకాల వెళ్లిన శ్రీ కృష్ణ దేవరాయ కమిటీ సభ్యులు

సోమల జనవరి 17 ప్రభాతవార్త



శ్రీకృష్ణదేవరాయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం జరుగుతుండడంతో సోమల నుంచి పలువురు తరలి వెళ్లారు. సోమల బస్టాండ్ నుంచి శ్రీకృష్ణదేవరాయ కమిటీ సభ్యులు వివిధ వాహనాల్లో శనివారం ఉదయం తరలి వెళ్లారు అలాగే చౌడేపల్లి పుంగనూరు నుంచి వచ్చిన వాహనాలతో కలిసి వారు పాకాల తరలి వెళ్లారు.

## సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

నిమ్మనపల్లి జనవరి 17 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా మదనపల్లె కేంద్రం నందు జిల్లా స్థాయి సైన్ సెంటర్ ఏర్పాటు చేయుటకై మదనపల్లి శాసనసభ్యుల షాజహాన్ భాషాకు ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు వినతి పత్రాన్ని శనివారం అందించడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పక ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ పోరం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం భాస్కరన్ జిల్లా కోశాధికారి పిఎల్ఎన్ శాస్త్రి ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గౌరవ సలహాదారులు భాష, ప్రముఖులు ఈ కార్యక్రమం నందు పాల్గొనడం జరిగింది.

## కనకంటి చిన్నపరెడ్డి భౌతికకాయానికి నివాళు

చిన్నమండెం జనవరి 17 ప్రభాతవార్త:



మండలంలోని కలిబండ గ్రామం, మురుగువాండ్లపల్లెకు చెందిన కనకంటి చిన్నపరెడ్డి అకాల మరణం చెందడం పట్ల మంత్రి మేనల్లుడు మోర్యా రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శనివారం బాధితుని స్వగృహానికి చేరుకున్న మోర్యారెడ్డి, చిన్నపరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షులు మూగి రెడ్డప్ప, ముఖ్య నాయకులు పెద్దిరెడ్డి, మరియు పలువురు పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వీరందరూ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అక్రమ ఇసుకపై కొరడా

### నాలుగు ట్రాక్టర్లు ఒక జెసిబి సీజ్

పెండ్లిమర్రి జనవరి 17 ప్రభాతవార్త:

మండలం మాచనూరు పాపాగ్నిన్ నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఎస్సై తన సిబ్బంది వెళ్లి దాడులు చేసి నాలుగు ఇసుక ట్రాక్టర్లు జెసిబి ని చీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా నదుల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు జనవరి 17 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు బిసి నేత చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా శనివారం కొర్రపాడు రోడ్డులోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది పాల్గొని రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ఆరగించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా అలుపెరుగని అన్నదాతగా నిలుస్తూ నిరుపేదల ఆకలిని తీరుస్తున్న చెల్లా రాజన్న అభినందనీయుడని వారు కొనియాడారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచేలా భగవంతుడు ఆయనకు అన్ని రకాలుగా శక్తిని ప్రధాన ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చెల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాసులు యాదవ్ బోడె ప్రసాద్ బంగి శివ జయచంద్ర నల్లం రవిశంకర్ యేసునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికకు బోర్డు ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లి: జనవరి 18 ప్రభాతవార్త



హిందూ స్మశాన వాటిక సర్వే నంబర్ 299/547లో స్థలం దురాక్రమణకు గురికాకుండా గ్రామస్తులు పంచాయితీ సెక్రెటరీ సమక్షములో హిందూ స్మశాన వాటిక బోర్డును ఏర్పాటు చేసారు. అనంతరం పంచాయితీ సెక్రెటరీ నరసింహులు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా హిందువులు మరణిస్తే పంచాయితీ ఆఫీసులో సమాచారం ఇచ్చి ఖననం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు యలంకూరి విజయభాస్కర్ గురుస్వామిరమణయ్య, బీజేపీ, క్రిష్ణ, వెంటేశ్వరస్వామి ఆలయ చైర్మెన్ ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం, బసయ్య, లోకేష్, మధు బాబు,శ్రీరాములు, హరీష్, మణికంఠ గ్రామస్తులు మొదలగువారు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్రగాయాలు

రామసముద్రం జనవరి 17 ప్రభాతవార్త

రామసముద్రం ఊలపాడు గ్రామపంచాయతీ నరసాపురంగ్రామ సమీపంలో లారీ బైక్ ను డీకొన్న ఘటనలో బైక్ పై ప్రయానిస్తున్న కర్ణాటక రాష్ట్రం మట్టి కనసంద్రం గ్రామానికి చెందిన నరసింహులు తీవ్రంగా గాయపడ్డాడు. ఈప్రమాదంలో అతడికి తీవ్రంగా గాయపడ్డాడు స్థానికులు వెంటనే అంబులెన్సు కు సమాచారం అందించారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్సు సిబ్బంది. గాయపడిన కర్ణాటక వాసి నరసింహులను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా పూర్తి తెలియాల్సి ఉంది.

## జిల్లా ఎస్పీని కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

బద్వేలు అర్బన్, జనవరి 17 (ప్రభాతవార్త):

కడపజిల్లా ఎస్సీ సచికేత్ విశ్వనాథ్ ను, బద్వేలులో ఉంటున్న జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ చర్చలలో భాగంగా బ్యాంకింగ్, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, శాంతిభద్రతలు వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈమేరకు జిల్లా అభివృద్ధికి పోలీసుశాఖ వారి సహకారం కీలకమని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

తంబళ్లపల్లె జనవరి 17 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో టిడిపి వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు శనివారం టిడిపి నాయకులు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టారు. తాసిల్దార్ కార్యాలయం మొలకలచెరువు రోడ్డు సర్కిల్లో ఎనిమిది అడుగుల ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కు దిమ్మె నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మణి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మండల యువగళం నేత బాలాజీ, నాగార్జున, చంద్రమోహన్, పురుషోత్తం, వీరాంజనేయులు, బాలకృష్ణారెడ్డి, శివకుమార్, వెంకటరమణ, సోమశేఖర్, శివకృష్ణ, మాజీ సర్పంచులు సుధాకర్, శంకర్,కాలా నారాయణ, రెడ్డప్ప, ఎమ్మార్పీఎస్ వేటా మల్లికార్జున,అల్లావుద్దీన్, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, ఐసుల కృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దోబీఘాట్ నిర్మాణం పూర్తి

పీలేరు జనవరి 17 ప్రభాతవార్త:



దోబీఘాట్‌ను పరిశీలిస్తున్న ఏఈవో

మండలంలోని యర్రగుంటపల్లె పంచాయతీ తిరుపతి రోడ్డు మార్గంలో రూ. 5.60 లక్షలతో దోబీ ఘాట్ నిర్మాణం పూర్తి అయినట్లు చిత్తూరు ఉమ్మడి జిల్లా బీసీ కార్పొరేషన్ ఏఈవో ఎం. బాబురెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మాణ పనులు చేపట్టిన దోబీఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ నిధులతో రజకుల సంక్షేమం కోసం దోబీఘాట్ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపాడు. సర్వేనెంబరు 782/5లో 50 సెంట్లు భూమిని దోబీఘాట్ కు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా రజక సేవా సంఘంఅధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి కె. వెంకటరమణ, కోశాధికారి సిద్ధయ్య, నాయకులు మల్లికార్జున, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంద సల్మాన్ హత్యకు నిరసన

పీలేరు జనవరి 17 ప్రభాతవార్త:

మదనపల్లిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు పిలుపుమేరకు నిరసన తెలియజేయడం జరిగింది పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నలి గ్రామములో టిడిపి గుండాల దాడిలో మరణించిన సల్మాన్ కు మద్దతుగా వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు నిరసన వ్యక్తం చేసినారు కూటమి ప్రభుత్వములో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన దాడులు చేస్తూ కేసులు పెడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతు చంద్రబాబు నాయుడు పాలన కొనసాగిస్తున్నారు. నేను అధికారం లేకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం చేస్తానని సూపర్ సిక్స్ పథకాలు ద్వారా మీ అందరికీ లబ్ధి చేకూర్చి పెడతానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడం జరిగింది కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్య అనుచరులకు నకిలీ మద్యం ద్వారా భూ బకాసురులకు భూముల ద్వారా లబ్ధి చౌకూరుస్తున్నాడే తప్ప సామాన్య కార్యకర్తలకు ఎంత మాత్రం న్యాయం జరగలేదు . ఎక్కడ చూసినా దాడులు తప్ప అభివృద్ధి కనపడలేదు రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని తెలియజేస్తున్నాము. మందా సల్మాన్ కు వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు నిరసన తెలుపుతూ అతని ఆత్మకు శాంతి కలగాలని నిరసన వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి రాష్ట్ర టి యు సి ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప అన్న రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అంజన్నప్ప రేవతి నాగమణి రాజన్న స్వాములు చిన్న మూర్తి వెంకటేష్ రమణ మోహన సతీష్ శ్రీను విశ్వనాథ వెంకటస్వామి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## హంద్రీనీవా కాలువలో పడి వ్యక్తి మృతి

కురబలకోట జనవరి 17 ప్రభాతవార్త



కురబలకోట మండలం అంగళ్లకు సమీపంలోని హంద్రీనీవా కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. అంగళ్లు వద్ద హెచ్ ఎన్ఎస్ఎస్ పంప్ హౌస్ వద్ద మృత దేహం తేలియాడుతుండగా ముదివేడి పోలీసులకు సమాచారం అందించారు. ముదివేడు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాలువలో నుంచి మృతదేహాన్నివెలికి తీశారు. తెట్టు గ్రామం మిట్టపల్లికి చెందిన నారాయణ (50) గా గుర్తించారు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేవు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ముదివేడు ఎస్సై మధు రామ చంద్రుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

కడప కార్పొరేషన్ జనవరి 17 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ లకు రూ.1100 ఓట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ ఎన్జీజీవోస్ కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కడప ఎన్జీవో లో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నుండి బకాయి ఉన్న రూ.25వేల కోట్లకు పైబడిన పెండింగ్ లో ఉన్న బకాయిలను ఇప్పటికే రూ.12 వేల కోట్లలను విడుదల చేశారని, ఇప్పుడు 2018,19 నుండి పెండింగ్లో ఉన్న డిఏ, ఆరియర్స ను రూ.1100 కోట్లలను విడుదల చేయడమే కాకుండా, పోలీసు వారికి రెండో విడత సరెండర్ లీవ్‌కుగాను రూ.110 కోట్లలను మంజూరు చేసి ఉద్యోగుల కళ్లలో సంక్రాంతి వెలుగులను బాబు ప్రభుత్వం నింపిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఏపీఎన్జీ జీవస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ నిత్యపూజయ్య, ఏపీ ఎన్జీవో బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు వెంకటరెడ్డి జిల్లా సహాధ్యక్షులు టీ తిమ్మారెడ్డి, జిల్లా కోశాధికారి టి.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం బాలపుల్లయ్య, వి .పోల్‌రెడ్డి, ఎం. లక్ష్మీదేవి,సి.దస్తగిరి జిల్లా సంయుక్త కార్యదర్శులు ఎన్. రాజశేఖర్, జి.శ్రీనివాసులు, డి.పద్మనాభరావు , ఈ.ఇరామియ కె.సుహాసిని కుమారి, కడప సిటీ కార్యదర్శి జి సాంబశివరావు, కోశాధికారి ఎం విజయ్ కుమార్, పాల్గొన్నారు

## మండలంలో కుటుంబ సర్వే నిర్వహణ

నిమ్మనపల్లి జనవరి 17 ప్రభాతవార్త



మండలం వెంగ్గ వారిపల్లి గ్రామపంచాయతీలో జరిగే సమగ్ర కుటుంబ సర్వేని బాలేపల్లి గ్రామంలో తనిఖీ చేయడం జరిగినది. ఈ సర్వేవేగవంతం చేయాలని సచివాల సిబ్బందికి తెలియజేయడం జరిగినది ప్రతి ఒక్క సచివాలయంలో పెన్షన్ కొరకు మ్యాప్ చేయబడిన హౌస్ హోల్సే‌ను కలిగి ఉన్న ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి వారి వారి హౌస్ హోల్స్ ను త్వరగా కంప్లీట్ చేయాలని (సమగ్ర కుటుంబ సర్వే ద్వారా) చేయాలని అందరిని ఆదేశించడం అయినది మండల పరిపాలన అధికారి రమేష్ బాబు మరియు డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీ మ్రపతి యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీక్రిష్ణదేవరాయుల జయంతి

### ఎమ్మెల్యేచే పేదలకు అన్నదానం

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :



అన్నదానం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీక్రిష్ణదేవరాయుల సర్కిల్‌లో శనివారం శ్రీక్రిష్ణదేవరాయుల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, బలిజసంఘం అధ్యక్షులు బిపిఎల్ విజయకుమార్, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్, బలిజసంఘం నాయకులు పేదలకు తంగాల వేణుగోపాల్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీక్రిష్ణదేవరాయులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బలిజసంఘం నాయకులు భాస్కర్, పూలనాగరాజు, చరణ్, ఓసూరి కిరణ్, ఆవుల సురేంద్ర, రాజభవన్‌రాజా, సిమెంటు రమణ పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్‌ల దోపిడిని అరికట్టాలి

### డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓకు బివైఎస్ ఫిర్యాదు

మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :



ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మదనపల్లెలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్ల దోపిడిని అరికట్టాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ శనివారం డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రులో పనిచేస్తున్న కొందరు వైద్యులు ప్రైవేటు స్కానింగ్ సెంటర్ల నుంచి కమీషన్‌లు తీసుకొంటూ చిన్నపాటి వ్యాధులకు కూడా అనవసరంగా స్కానింగ్ రాస్తున్నారని ఆరోపించారు. ఎంఆయు నిబంధనల ఉల్లంఘన ప్రభుత్వాసుప్రతిలో ఉచితంగా, తక్కువ ధరకే స్కానింగ్ సెంటర్ ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికి ఉద్దేశపూర్వకంగానే ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లకు పంపుతున్నారన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రైవేటు స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలు పేదప్రజలను దోచుకొంటున్నారన్నారు. ఉన్నతాధికారులు ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో బివైఎస్ నాయకులు నవీన్, ఆది, శశి, వినయ్, సాయికుమార్, వెంకటేష్, లోకేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

సదుం జనవరి 17 ప్రభాతవార్త



శ్రీకృష్ణదేవరాయల జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

సదుం బస్టాండులో శనివారం సదుం మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా శ్రీ కృష్ణదేవరాయల ఘన తిని పలువురు కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు మాజీ వెటర్నరీ అధికారి గురుమూర్తి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం సదుం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, దామోదర, కటారి రామయ్య, మెస్ గణేష్, రవి, గట్టు రమేష్, హరినాద్, వెంకటరత్న, నరసింహులు, కుమార్, సంతోష్, జగదీష్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, రెడ్డి నరసింహులు, నరేష్, బలిజ పల్లె యువత తదితరులు పాల్గొన్నారు.

# కామనూరు గ్రామ సాంప్రదాయ సంబరాలను కొనసాగిస్తాం

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల రాఘవరెడ్డి**





**ప్రొద్దుటూరు జనవరి 17 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కామనూరు గ్రామంలో కొన్ని దశాబ్దాలుగా సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న సాంప్రదాయ సంబరాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి లు స్పష్టం చేశారు. శనివారం సంక్రాంతి సంబరాలలో భాగంగా శ్రీ ప్రసన్న వేణుగోపాలస్వామి, శ్రీ భీమ లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు జాతి వృషభరాజ్యముల బండలాగుడు పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ స్వామి వారి పార్వేట, సరిహద్దు గ్రామాలైన ఓబులాపురం, ఎర్రబల్లె, మాసనపల్లె, పెద్ద అగ్రహారం, చిన్న అగ్రహారం గ్రామాలలో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. కాగా పార్వేట లో కుందేలు ఎవరూ పట్టుకోకుండా గ్రామంలో, గ్రామ పొలాల్లో అది స్వేచ్ఛగా సంచరిస్తే శుభాలు కలుగుతాయని తాము సంప్రదాయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సంక్రాంతి సంబరాలలో భాగంగా కబడ్డీ పోటీలు, గాడిదల పోటీలు నిర్వహించామని, నేడు ఆరు పళ్ల ఎట్ల పోటీలు నిర్వహిస్తామని వివరించారు. కాగా శనివారం పోటీలకు సంబంధించి ప్రథమ బహుమతిని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, రెండవ బహుమతిని రాధానగర్ కు చెందిన నంద్యాల రఘునాథ రెడ్డి, హరినాథరెడ్డి, గుడిపాడు కు చెందిన గోపిరెడ్డి పెద్ద ఓబులరెడ్డి భార్య వెంకటలక్షుమ్మ, 3వ బహుమతిని రాధానగర్ కు చెందిన నంద్యాల గురు ప్రసాద్ రెడ్డి, 4వ బహుమతిని కామనూరు కు చెందిన నంద్యాల అశ్వత్థ రెడ్డి, 5వ బహుమతిని కామనూరు కు చెందిన నాగరత్నం ఆచారి, 6వ బహుమతిని నేలటూరు సర్పంచ్ పొలిమేర రవీంద్రనాథ్ రెడ్డి వితరణ గా అందజేయగా, మొదటి స్థానంలో పుచ్చకాయల శేషాద్రిచౌదరి మద్దిరాళ్ళముపాల ప్రకాశం జిల్లా, రెండవ స్థానంలో చంద్ర ఓబుల్ రెడ్డి గొల్లపల్లి కడప జిల్లా, 3వ స్థానంలో కోప్పురి శ్రీనివాసరావు మునుగోడు గుంటూరు జిల్లా, 4వ స్థానంలో విష్ణువర్ధన్ రెడ్డి బాలయ్యగారిపల్లె, శివరామ్ రెడ్డి చెర్లోపల్లె కడప జిల్లా, 5వ స్థానంలో బీరం సుబ్రమణ్యే శ్వర్ రెడ్డి యస్.కోత్తురు, శాన్వకరెడ్డి పాలురు కడప జిల్లా, ఆరవ స్థానంలో భుమ్మ గోవర్ధన్ రెడ్డి బిల్లలాపురం నంద్యాల జిల్లా ఎడ్లు నిలిచాయి. పోటీలో అనంతరం శ్రీ ప్రసన్న వేణుగోపాలస్వామి శ్రీ భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో నంద్యాల రాఘవరెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా 100,000, ద్వితీయ బహుమతిగా 70,000, తృతీయ బహుమతిగా 50,000, నాల్గవ బహుమతిగా 30,00, 5వ బహుమతిగా 20,000, 6వ బహుమతిగా 10,000 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కామనూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి శివారెడ్డి మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## కువైట్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**సుండుపల్లె, జనవరి 17,ప్రభాతవార్త :**

కువైట్ (గల్ఫ్)దేశం ఖైతాన్ ప్రాంతం లో ఉన్న ఇండియన్ స్కూల్ నందు శ్రీ కృష్ణ యాదవ సంఘం (ఇండియాకువైట్) వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు చెక్కబజనలు కోలాటాలు ఎంతో భక్తి శ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాలు డాన్స్ కార్యక్రమాలు అంతే కాకుండా వచ్చిన అతిథులకు సన్మానాలతో పాటు మంచి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ కృష్ణ యాదవ సంఘం వ్యవస్థాపకులు బిళ్లా రమేష్ యాదవ్ అధ్యక్షుడు నాగినేని రమణయ్య యాదవ్ మరియు ఉపాధ్యక్షుడు తలుపుల లక్ష్మీ నరసయ్య యాదవ్ వారి కమిటీ సభ్యులు, డాన్స్ మాస్టర్ వేణు,పరమేశ్వరయ్య,నారాయణమ్మ,ముద్దం తిరుపతయ్య ఆహ్వానం మేరకు పాల్గొన్న సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్ (ఎన్ ఆర్ ఐ టీడీపీ)తెలుగు దేశం యువ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ కువైట్ టీడీపీ అధ్యక్షుడు ఈశ్వర్ నాయుడు,కొల్లి ఆంజినేయులు నాయుడు వెంకటసుబ్బారెడ్డి,భాషా బాల రెడ్డయ్య,వెంకీ చౌదరి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పర్యటన

**నూతన కార్యాలయ పనుల పరిశీలన**



**మదనపల్లెక్రైమ్, జనవరి 17 ప్రభాతవార్త.**

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి శనివారం ఉదయం మదనపల్లెలో పర్యటించారు. జిల్లా కేంద్రం మదనపల్లెకు చేరుకున్న ఆయన, స్థానిక డీఎస్పీ మహీంద్రతో కలిసి తాత్కాలిక భవనంగా ఏర్పాటు చేస్తున్న ఎస్పీ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. నూతన కార్యాలయం అందుబాటులోకి వస్తే మదనపల్లె ప్రాంత ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని కార్యాలయాల సీఐలు, స్థానిక ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆటగాళ్ళు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి



**బద్వేలు, జనవరి 17 ( ప్రభాతవార్త):**

ఆటగాళ్లు అందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రెడ్డెయ్య మఠం వీధిలో క్రికెట్ గ్రౌండ్లో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన సూపర్ సిక్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపాలిటీ కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, యువత అందరిలో సమైక్యతను పెంపొందించి ఏ సమస్యలు వచ్చిన సమిష్టిగా ఎదుర్కోగల ధైర్యాన్నిస్తాయని, ప్రతి ఒక్కరిలో కలుపుగోలు తనం పెంపొందిస్తాయన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన బద్వేలు దీపక్ డ్రైవింగ్ స్కూల్వారికి ప్రథమ బహుమతి, 20,116/లు, చాంపియన్ షిప్ కప్, ద్వితీయ బహుమతి ఊరిబిండి జీవన్ రెడ్డి ,టీముకు రూ.10,116/లులతో పాటు కప్ అందుకున్నారు. విజేతలను కమిషనర్ అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఊరిబిండి జీవన్ రెడ్డి, లక్కినేని చిన్న బాబి, శివ, లతో పాటు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ విజేత చీనేపల్లె జట్టు

**కేవీపల్లె, జనవరి 17 ప్రభాతవార్త:**

మండలంలోని కేవీపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో గత వారం రోజులుగా నిర్వహించిన గర్నిమిట్ట యల్లమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా చీనేపల్లె జట్టు నిలిచింది. శనివారం చీనేపల్లె, కేవీపల్లె జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. చీనేపల్లె జట్టు విజేతగా నిలవగా, కేవీపల్లె రన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మహేష్ రెడ్డి, ఆనంద్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన చీనేపల్లె జట్టుకు రూ.15 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన కేవీపల్లి జట్టుకు రూ.10 వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి : ఎమ్మెల్యే



సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జనవరి 17 ప్రభాతవార్త :**

పట్టణ, గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నూతన కమిటీ అధ్యక్షులు కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం బెంగుళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల నియామకమైన పార్టీ కమిటీ అధ్యక్షులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఏ గ్రూపు లేదని, అంతా తెలుగుదేశంపార్టీకి చెందిన గ్రూపే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో పార్టీని కమిటీ సభ్యులు పటిష్టపరచాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందేందుకు ప్రతి ఒక్కరూ శాయశక్తులా కృషి చేయాలన్నారు. పదవులు పొందిన వారు బాధ్యతగా పనిచేసి మంచిపేరు పొందాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు అరుణ్‌తేజ్(చింటూ), రూరల్ అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, రామసముద్రం అధ్యక్షులు విజయగౌడ్, నిమ్మనపల్లె అద్యక్షులు రాజన్నలతో పాటు ఆలయ చైర్మెన్ నవీన్‌చౌదరి, టిడిపి నాయకులు ఆర్‌జె. వెంకటేష్, డైరెక్టర్ తులసీరామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 60 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం

**ఎంపీ-ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపనలు**



**నందలూరు , జనవరి 17 ప్రభాతవార్త :**

మండలంలోని కుంపిణీపురం, చెన్నయ్యగారి పల్లి, నందలూరు, పాటూరు గ్రామపంచాయతీలలో మొత్తం రూ.60 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. కుంపిణీపురం, పాటూరు గ్రామాలలో రూ.25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, చెన్నయ్యగారి పల్లెలో రూ.26 లక్షల రాజ్యసభ ఎంపీ నిధులతో చేపట్టిన తాగునీటి సరఫరా పనులు, నందలూరులో మండల గ్రాంట్ రూ.9 లక్షలతో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డును వారు ప్రారంభించారు. మండలంలోని ఆడపూరు గ్రామపంచాయతీ పరిధిలో ఆర్ బి రోడ్ నుంచి మొహరం మకాన్ వరకు రోడ్డు నిర్మాణం చేయాలని, నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అరవపల్లి గ్రౌండ్ వద్ద ఉన్న రాముని దేవాలయాన్ని పునఃనిర్మించాలని, నందలూరు గ్రామపంచాయతీ పరిధిలోని షాదీఖానాకు మరమ్మత్తులు చేపట్టి కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని ఎంపీ మేడా రఘునాథరెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఈ పనులను త్వరలోనే చేపడతామని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధవరం గోపరెడ్డి, ఎంపీటీసీలు సోమిశెట్టి సునీత, రమేష్ రెడ్డి, సుభాన్ భాష, కాంట్రాక్టర్ సోమిశెట్టి ప్రభాకర్, వైస్ ఎంపీపీ అనుదీప్, కోఆప్షన్ సభ్యులు కలీం, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, ఉపసర్పంచ్ ఇబ్బు, నడివీధి సుధాకర్, గుండు మల్లికార్జునరెడ్డి, తుమ్మల శ్రీధర్ గౌడ్, గీతాల నరసింహారెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, కాకిచంద్ర, విజయుడు, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గాల సుధాకర్ రెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలన

**కడప కార్పొరేషన్ జనవరి 17 ప్రభాతవార్త:**

తిరుమల తొలి గడప దేవుని కడప బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 28 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో వీర బ్రహ్మం శనివారం పరిశీలించారు. బ్రహ్మోత్సవాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భక్తులకు అవసరమయ్యే ఏర్పాట్లు అన్ని సవ్యంగా చూడాలని ఆయన ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు సౌకర్యార్థం చేస్తున్న సౌకర్యాలు అన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులు ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న అన్నప్రసాద కార్యక్రమాల వద్ద శానిటేషన్ విభాగం వారు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి సౌధాగిరి రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయం నిర్మాణానికి 51,516 విరాళం



**రాజంపేట, జనవరి 17 ప్రభాతవార్త:**

రాజంపేట పట్టణం మన్నూరులో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ గోదామహాలక్ష్మి సమేత ఐరావత ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, హైమావతి దంపతులు శనివారం విరాళం అందజేశారు. మన్నూరు గ్రామస్తులతో పాటు పలువురు దాతల సహకారంతో నిర్మితమవుతున్న ఈ ఆలయ నిర్మాణానికి తమ వంతుగా 51,516 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశామని గంగనపల్లి వెంకటరమణ, హైమావతిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తుంగా గోపాల్ రెడ్డి, లావనూరు సుబ్బరాయుడు, బైరిశెట్టి కొండయ్య, నారదాసు మధు, నారా మణి, దొంతెం శంకరయ్య, అనుములగుండం లక్ష్మయ్య, మల్లెల చిన్న నరసింహులు, సుబ్బలక్ష్మమ్మ, గంగనపల్లి జగతి, జాగృతీలు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వేట ఉత్సవం



**రాజంపేట, జనవరి 17 ప్రభాతవార్త:**

రాజంపేట పట్టణ వ్యాప్తంగా మూడు రోజులు సంక్రాంతి సంబరాలు వైభవంగా ముగిశాయి. పట్టణంలోని బోయపాలెం వీధిలో మహిళలు శనివారం గొబ్బెమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బోయపాలెం వీధిలో మహిళలందరూ వీధిలోని రామాలయం వద్దకు చేరి, గొబ్బెమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. గొబ్బెమ్మ, ఆటపాటలతో అలరించి, అనంతరం ఊరేగింపుగా వెళ్లి పోలి చెరువు కట్ట వద్ద నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆచారంగా వస్తున్న గొబ్బెమ్మ పండుగతో పాడిపంటలు అభివృద్ధి చెంది, ప్రజలంతా సుఖసంతోషాలతో మెలుగుతారని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.కోలాటం, చిన్నారుల ఆటపాటలు అందరినీ అలరించాయి.

## వైద్య సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి



వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న లోకనాథం

**చౌడేపల్లి, జనవరి 17 ప్రభాతవార్త**

వైద్య సేవల్లో భాగంగా ప్రభుత్వాలందించే సంక్షేమ పథకాలను గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నమయ్య జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవాట్రస్టు కోఆర్డినేటర్ డాక్టర్ లోకనాథం అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలోని 108, 104 సేవలందించే వాహనాలు, సంబంధిత రికార్డులను ఆయన తనికీ చేసారు. ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పిఎంజెవై, పిఎంఈఈవై వంటి పథకాలను వివరించారు. ప్రతి గ్రామంలో గల 70యేళ్ళు దాటిన వృద్ధులకు ఇకేవైసి చేయించాలన్నారు. తద్వారా వారికి కల్గే వైద్య ప్రయోజనాలను వివరించాలన్నారు. చిత్తూరు నుంచి అన్నమయ్య జిల్లాలోకి చౌడేపల్లి మారినందున ఇప్పటి వరకు ఇక్కడ నుంచి డెప్యుటేషన్‌పై వెళ్ళిన వైద్యులు మరలా ఇక్కడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం 108, 104వాహనాల్లో సాంకేతిక విషయాలు, రికార్డులను ఆయన తనిఖీ చేసారు. గణేష్, ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గెవితిమ్మరాయ స్వామి వారికి ప్రత్యేకపూజలు

**రామసముద్రం జనవరి 17 ప్రభాతవార్త**



మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ ఆధ్వర్యంలో అర్చకులు అనిల్ స్వామి స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధి చేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం.అలాగే మండల కేంద్రంలోని పెద్ద కురప్పల్లె గ్రామ పంచాయతీ తప్పసానిపల్లె గ్రామంలో కొలువైన రామాలయం చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన పూజారి నాగార్జున భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆలయంలో విశేష పూజలు

**భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**బద్వేలు అర్బన్ జనవరి 17 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశ్చార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన తో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది, ప్రత్యేక ఉభయ దాతలుగా విజిత కుమారి కుమార్తె వసంత, పెద్ది మెన్స్ వేర్ పెద్ది సుధాకర్ సతీమణి వసంత లక్ష్మి, నాగేంద్ర నాథ్ రెడ్డి సతీమణి ఉమామహేశ్వరి, పొదిలి శ్రీనివాసులు సతీమణి రాజేశ్వరి, లక్ష్మీనారాయణ రెడ్డి సతీమణి స్వర్ణలత, కొండారెడ్డి సతీమణి సుభాషిని, కొనతాలపల్లి శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి, శ్రీనివాసులు సతీమణి రాజేశ్వరమ్మ జ్యోతి కుమార్తె సాయి చందనా రెడ్డి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.





## భక్తీ శ్రద్ధలతో వెంకన్న ప్రాకారోత్సవం



**వేంపల్లి:జనవరి 17:(ప్రభాత వార్త)**

వేంపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తీ శ్రద్ధలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రాకారోత్సవం నిర్వహించామని ఆలయ ఈఓ శుభాష్,పాలకమండలి ఛైర్మన్ పీవీ రమణ తెలిపారు. ఆలయ అర్చకులు హరిప్రవీణ్, తిరుమల వేణు స్వాముల నేతృత్వంలో స్వామి అమ్మవార్లను పల్లకిపై కొలువుతీర్చి ఆస్థానం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పల్లకిని భుజాలపై పెట్టుకొని అర్చకుల వేద మంత్రోచ్చణతో మంగళవాయిద్యాలతో మధ్య గర్భగుడి చుట్టూ వైభవోపేతంగా ప్రాకారోత్సవం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సుబ్రమణ్యం, పెద్దరెడ్డయ్య, నారాయణమ్మ, ఆలయ సిబ్బంది రంగప్రసాద్, దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య సాంస్కృతిక అక్షర సేవకు కడప జిల్లాకు కవులకు జాతీయ పురస్కారాలు

**పులివెందుల,జనవరి17, ప్రభాత వార్త :**



కడప జిల్లా పులివెందులకు చెందిన అల్లం రంగనాయకులు రాయల్ అలాగే బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లకి చెందిన బొల్లు రామ్మోహన్ అనే కవులకు అక్షర సేవ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవలకు గుర్తింపుగా జాతీయ పురస్కారాలు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డులను ప్రకటించారు .ఈ మేరకు అవార్డు పొందిన వారికి ఆహ్వాన లేఖలు కూడా వారు పంపించారు. విజయవాడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం నందు ఈనెల 21వ తేదీన ప్రపంచ తెలుగు సంస్కృత కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించే సభలో ఈ అవార్డులను వారికి ప్రధానం చేస్తారనీ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం పేర్కొన్నారు.

## పులివెందుల గ్రంథాలయాన్ని తనిఖీ



**పులివెందుల, జనవరి 17, ప్రభాత వార్త :**

పులివెందుల పట్టణ పరిధిలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని శనివారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలో నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడంతో పాటు పాఠకులకు అందు తున్న సదుపాయాలపై ఆరా తీశారు. గ్రంథాలయంలోని పుస్తకాల సంఖ్య, రోజువారీగా వచ్చే పాఠకుల వివరాలు, భవన వసతులు తదితర అంశాలపై లైబ్రేరియన్ కృష్ణ కిషోర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు మరింత ఉపయోగకరంగా గ్రంథాలయా న్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సూచించా రు.ఈ సందర్భంగా చైర్మన్ భాను ప్రకాష్ మాట్లాడుతూ, గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. పులివెందుల గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు, ఇతర మౌలిక సదుపాయాలను త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు.గ్రంథాలయ నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఇదే విధంగా సేవలు కొనసాగిం చాలని సిబ్బందిని అభినం దించారు. పాఠకుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## హెల్మెట్ వాడకంపై మహిళలకు అవగాహన



**దువ్వూరు, జనవరి 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలో స్కూటీలు నడుపుతున్న మహిళలకు హెల్మెట్ల వాడకంపై దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్లు వాడటం వలన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను నివారించవచ్చునని తెలిపారు. అందువల్ల స్కూటీ నడిపే ప్రతి ఒక్క మహిళా తప్పకుండా హెల్మెట్ ధరించాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు గాను కొంత మంది మహిళలకు స్కూటీలపై హెల్మెట్లను వినియోగించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళకండి

**పులివెందుల,జనవరి 17, ప్రభాత వార్త :**

యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ధ్రువ కుమార్ రెడ్డి, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు విజయ లు అన్నారు. నియోజకవర్గంలోని యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని యువతకు మోటివేషన్ క్లాసులు చెప్పవలసిందిగా పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను కోరారు. "సే నోటు డ్రగ్స్" పోస్టర్లను డిఎస్పి తో కలిసి విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ ఇటీవల నియోజకవర్గం లో గంజాయి వ్యాపారస్తులు విచ్చలవిడిగా యువతకు గంజాయి వ్యసనానికి గురి చేస్తున్నారని చెప్పారు. అటువంటి వాళ్లను వెంటనే గుర్తించి అరెస్టు చేసి తగిన బుద్ధి చెప్పాలని చెప్పారు. అలాగే డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేయాలని కోరారు. యువతను చెడు మార్గం లోకి వెళ్లకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమం లో పులివెం దుల పట్టణంలో అధ్యక్షులు బోనాల ఖాధర్ వల్లి , ఉపా ధ్యక్షులు చంద్ర బాబు, బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




డీఎస్పీ చే మత్తు పదార్థాల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం